- వీవీప్యాట్లపై నేడు సుప్రీం కోర్టు తీర్పు
- మే 7 వరకు కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు
- సౌత్ కొరియాలో బిడ్డను కంటే 61 లక్షలు!
- విమానంలో పేరెంట్స్ పక్కనే పిల్లలకు సీటు
- సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి మిస్సింగ్!

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



బుధవారం WEDNESDAY 24.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 320 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

బుధవారం, సూర్యోదయం: 5-54, సూర్యాస్తమయం: 6-34. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పూర్తి. నక్షత్రం: స్వాతి రాత్రి 12-41 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-48 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: పగలు 3-04 నుంచి సాయంత్రం 4-49 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# దేవుళ్లపై ఒట్లు.. కేసీఆర్‌పై తిట్లు

## ఇదేనా పరిపాలన అంటే?.. కేసీఆర్ రణ గర్జన

### కాంగ్రెస్ చేతకానితనం.. తెలంగాణ ఆగమాగం..రైతులు విలవిల్లాడుతున్నరు

### కాంగ్రెస్, బీజేపీ వికృత క్రీడ.. రాష్ట్రాన్ని నాశనం చేస్తమంటే సహించను

- ఈ సారి కాంగ్రెస్‌కు గట్టిదెబ్బ తగిలి తీరుతుంది
- ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 8 నుంచి 12 సీట్లు
- బీజేపీకి పునాదుల్లేవ్.. ఒక్కసీటు గెలిస్తే గొప్ప
- ఎన్నికల తర్వాత ఏం జరుగుతుందో చెప్పలేం
- హిమాచల్, కర్ణాటకపై మోదీ బాంబు ఖాయం
- ఆ వరుసలో తర్వాత వంతు తెలంగాణదే
- అప్పుడు మేం ఏం చేస్తామో ఇప్పుడే చెప్పను
- ఎన్నికలెప్పుడొచ్చినా బీఆర్‌ఎస్ సర్కారు ఖాయం
- కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అపనమ్మకం, అస్థిరత్వం
- బీజేపీతో రేవంత్‌రెడ్డి లింక్‌పై అనుమానాలు
- రేవంత్ ఇప్పటికీ దీన్ని ఎందుకు ఖండించడు
- మాతో టచ్‌లో ఉన్న ఆ నేతపేరు చెప్పను
- ఏపీలో జగనే గెలుస్తడని మాకు సమాచారం
- బీఆర్‌ఎస్ పార్టీని ఎవరూ తుడిచిపెట్టలేరు..
- మళ్లీ నేనే ముఖ్యమంత్రిని అవుతా: కేసీఆర్



కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ ఎట్లుండె.. ఇప్పుడెట్లున్నది? కరెంట్‌పై నేను చెప్పింది నిజమైతేనే ఈ ఎన్నికల్లో మాకు ఓటెయ్యండి

కేసీఆర్ తెలంగాణ సాధకుడు.. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. నోబడీ కెన్ వైప్ ఇట్. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తరా? ఇది సాధ్యమేనా? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణను తీసేయాల్సిందే!

- లిక్కర్ స్కామ్.. మోదీ పొలిటికల్ స్కీమ్ కవిత కడిగిన ముత్యంలా బయటకొస్తది
- భారీగా అప్పులు చేసామన్నది పిచ్చివాదన సంపన్న అమెరికాకూ అత్యధికంగా అప్పులు
- ఎవరు దొర.. ఎవరిది దొరల పాలన? మాది మానవీయం.. కాంగ్రెస్‌దే దొరతనం
- నేను ఇంజినీర్‌ను కాదు.. ఆ భాష తెల్వదు తెలంగాణ కోసం రీ డిజైన్‌కు సలహాలిచ్చిన
- ఫోన్ ట్యాపింగ్‌పై థర్డ్ క్లాస్ ఆరోపణలు నిఘా వ్యవహారాలతో సీఎంకు ఏం పని?
- రాజకీయాల్లో వారసుడిని నిర్ణయించలేం
- అసెంబ్లీకి వెళ్తా.. సర్కారును నిలదీస్తా: కేసీఆర్

మరికొద్ది గంటల్లో సుదీర్ఘ ఎన్నికల ప్రచారయాత్ర ప్రారంభం కానుండగా.. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలముందుకు వచ్చారు. రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో, దాని వెనుక ఏం దాగున్నదో కుండబద్ధలు కొట్టారు. 14ఏండ్ల తర్వాత టీవీ9 స్టూడియోకి వచ్చిన కేసీఆర్.. లైవ్ డిబేట్‌లో అనేక అంశాలపై చెలరేగిపోయారు. ధాటిగా, ఘాటుగా, దీటుగా ప్రతిస్పందించారు. సవివరంగా, సాధికారికంగా సమాధానమిచ్చారు. ఇటీవలి పలు పరిణామాలపై తొలిసారిగా కేసీఆర్ స్పందించారు. ప్రభుత్వ ఆరోపణల్లోని డొల్లతనాన్ని బయటపెట్టారు. జనంలో మెదులుతున్న ప్రశ్నలకు జవాబిచ్చారు. ఇది నాలుగు గంటల పొలిటికల్ మారథాన్ డిబేట్. తెలుగు ఎలక్ట్రానిక్ మీడియాలో ఇంత సుదీర్ఘంగా టీవీ లైవ్‌లో మాట్లాడిన రాజకీయ నేత కేసీఆర్ ఒక్కరే. ఓ యాగంలా చేపట్టిన తెలంగాణ పునర్నిర్మాణం.. కాంగ్రెస్ చేతిలో ఎలా ఆగం అయ్యిందో కేసీఆర్ కండ్లకు కట్టారు. రెండు పిల్లర్లు కుంగితే.. మహా కాళేశ్వరానికి మరక అంటబోదని సుదీర్ఘంగా విశ్లేషించారు. కేసీఆర్ మీద కక్షతో కాంగ్రెస్ ఎలా వికృత రాజకీయ క్రీడకు దిగుతున్నదో ససాక్ష్యంగా ఆయన బయటపెట్టారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విఫల యత్నాలను చిల్లర రాజకీయ వికృత క్రీడగా కేసీఆర్ కొట్టిపారేశారు. కాకా, బాకా మీడియా సాగిస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో 8 నుంచి 12 సీట్లు గెలవబోతున్నామని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు.

6 బీఆర్‌ఎస్ శక్తి ప్రజల శక్తి.. ప్రజల బలం బీఆర్‌ఎస్ బలం.. తెలంగాణ ప్రజల పక్షాన బలంగా వాదించే పంజు బీఆర్‌ఎస్

- ఏం కోల్పోయారో ప్రజలు ఇప్పుడే తెలుసుకుంటున్నరు
- జనం లేక సీఎం సభలు అట్టర్‌ఫ్లాప్ అవుతున్నయ్
- కాకా, బాకా మీడియాది వికృతం, విశృంఖలత్వం
- కాంగ్రెస్‌వి అజ్ఞానంతో కూడిన బోగస్ శ్వేతపత్రాలు
- కరెంటు కొనుగోలుపై కాంగ్రెస్ పార్టీది తప్పుడు ప్రచారం
- దద్దమ్మలకు కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలువదు
- మేడిగడ్డ లేకున్నా వానకాలంలో నీళ్లను ఎత్తిపోయొచ్చు
- ఉన్నవీ వాడుకోలేని అవివేక, అర్భక ప్రభుత్వమిది
- కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తప్ప, సర్కారుకు తెలివి లేదు
- ఎల్‌అండ్‌టీ రిపేరుచేస్తామన్నా ప్రభుత్వం వద్దంటున్నది
- టెయిల్‌పాండ్ నుంచి ఏపీకి నీళ్లుతరలిపోతున్నా దిక్కులేదు!
- ప్రజాపాలనలో అసెంబ్లీ ముందు గ్రిల్స్ ఎందుకొచ్చినయ్?
- బీఆర్‌ఎస్‌ను వీడినవాళ్లు.. తిరిగొస్తామని ఫోన్లు చేస్తున్నరు
- జాతీయ రాజకీయాల్లో బీఆర్‌ఎస్ భాగస్వామ్యం అనివార్యం
- బీఆర్‌ఎస్ పేరును టీఆర్‌ఎస్‌గా మార్చే అవకాశం లేదు.
- కార్యకర్తలూ మీరు కొట్లాడండి.. మీకు అండగా నేనున్నా
- దమ్ముంటే ప్రజా దరఖాస్తులపై శ్వేతపత్రం ఇవ్వండి
- ఓటుకు నోటు కేసులో పట్టుకున్నందుకే నాపై రేవంత్‌కు కక్ష
- సీఎం హుందాగా, బాధ్యతగా వ్యవహరించాలి: కేసీఆర్

### ట్యాపింగ్‌తో సీఎంకు ఏం సంబంధం?

ఫోన్‌ట్యాపింగ్ సిల్లీ, థర్డ్ క్లాస్ ఆరోపణ. లా అండ్ ఆర్డర్ కాపాడటానికి, ప్రతీప శక్తులను అడ్డుకోవడానికి పలు మార్గాల్లో పోలీసులు సమాచారం సేకరిస్తుంటారు. అందులో ఇంటర్‌సెప్షన్ ఒకటి. అది అధికారికంగా చేస్తారు. 'ఫలానా వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేసినం' అని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పరు. సీఎంకు సంబంధముండదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రికీ రోజూ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ వస్తుంది. దీన్నికూడా రాజకీయం చేయడమంత దివాళాకోరుతనం ఇంకోటి ఉండదు.

### నాపై మోదీ కక్షసాధింపు

లిక్కర్ స్కామ్ బోగస్. అది మోదీ పొలిటికల్ స్కీమ్. అన్ని రాష్ట్రాల్లోలాగానే అది ఢిల్లీ ప్రభుత్వ మద్యం పాలసీ. స్కామ్ ఎట్లయితది? అందులో ఒక్క రూపాయైనా దొరికిందా? కవితకు లిక్కర్ స్కామ్‌కు సంబంధం లేదు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలును అడ్డుకున్నందుకే కక్షగట్టి.. గాల్లో ఓ కట్టుకథ అల్లి ఈ కేసును ముందుకు తెచ్చారు. కవిత నిర్దోషి. కడిగిన ముత్యంలా బయటకొస్తది.

### అహంకారం ఎవరిది?

మాది దొరలపాలన అంటారా..? దర్జాగా కాలు మీద కాలేసుకుని.. రైతు నడి ఇంట్ల పన్నది దొరలపాలనా? ప్రపంచంలో ఎక్కడా లేనట్టు దళితుల కోసం దళితబంధు తెచ్చింది దొరలపాలనా? పేద విద్యార్థుల కోసం 1100 గురుకులాల పెట్టిందీ, 20లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చింది దొరలపాలనా? 200 పెన్షన్‌ను 2వేలు చేసింది దొరలపాలనా? కేసీఆర్ కిట్ ఇచ్చిందీ, బస్తీ దవాఖానలు పెట్టిందీ దొరల పాలనా? రైతు కోసం ధాన్యం కొన్నది దొరలపాలనా? మాది ముమ్మాటికీ మానవీయ పాలన! ఎవరిది అహంకారం? మాదా.. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తామంటున్నవాళ్లదా? వడ్లు కొనని, కరెంటు ఎగబెట్టిన ముఖ్యమంత్రిదా?


# UNCONDITIONAL PUBLIC APOLOGY

గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా సమక్షంలో విచారణ జరుగుతున్న నేపథ్యంలో (రిట్ పిటిషన్ C.No. 645/2022), గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా యొక్క ఆదేశాలు/ఉత్తర్వులను పాటించనందుకు లేదా ఉల్లంఘించినందుకు మా వ్యక్తిగత హోదాలో అలాగే కంపెనీ తరపున మేము బేషరతుగా క్షమాపణలు కోరుతున్నాము.

తేది 22-11-2023 నాటి సమావేశం/విలేఖరుల సమావేశం నిర్వహించినందుకు కూడా మేము బేషరతుగా క్షమాపణలు చెబుతున్నాము. మా ప్రకటనలను ప్రచురించడంలో జరిగిన పొరపాటుకు మేము మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నాము మరియు అలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఉండాలనేది మా హృదయపూర్వక నిబద్ధత. గౌరవనీయమైన న్యాయస్థానం యొక్క ఆదేశాలు మరియు సూచనలకు తగిన శ్రద్ధతో మరియు అత్యంత చిత్తశుద్ధితో మేము కట్టుబడి ఉంటాము. మేము న్యాయస్థానం యొక్క గొప్పతనాన్ని గౌరవిస్తాము మరియు గౌరవనీయమైన న్యాయస్థానం/సంబంధిత అధికారాలకు వర్తించే చట్టాలు మరియు ఆదేశాలను పాటిస్తాము.

మీ విధేయులు,

పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్

ఆచార్య బాలకృష్ణ,

స్వామి రాందేవ్,

హరిద్వార్, ఉత్తరాఖండ్



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 50 | 118 | 203 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 140 | 231 |

Conditions Apply.

Issued in the interest of consumers







## నేటినుంచి కేసీఆర్ రోడ్‌షో

### మిర్యాలగూడలో శ్రీకారం.. రాత్రికి సూర్యాపేటలో బస

### 12 లోక్‌సభ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు.. శ్రేణుల్లో ఫుల్ జోష్

### కాంగ్రెస్, బీజేపీ నాయకుల్లో కలవరపాటు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు బుధవారం నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. రైతుల కోసం, రాష్ట్రం కోసం 17 రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి, 12 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మమేకం కానున్నారు. లోక్‌సభ › 11వ పేజీలో



## నేడు ఇంటర్ ఫలితాలు

11 గంటలకు విడుదల చేయనున్న ఇంటర్‌బోర్డ్ › 9

## రేపు జేఈఈ ఫైనల్ రిజల్ట్స్

27 నుంచి అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ షురూ › 9